## ఆకునూరి మురళీ కృష్ణ (స్వాతి మాసపత్రిక అక్టోబరు 2008)

**చంద్రహారం:** ఆమెకి అత్తగారినుంచి ఆరు పేటల చంద్రహారం వారసత్వంగా వచ్చింది. ఎన్నోమార్లు ఆర్థిక అవసరాల్లో ఆదుకున్న ఆ చంద్రహారం- ఆమె వంటిమీదకంటే, తాకట్టుపేరిట మార్వాడీ కొట్లోనే ఎక్కువ కాలముంది. ఆమెకిప్పుడు భర్త లేడు. కొడుకు, కూతురు స్థిరపడ్డారు. వయసుకి అనారోగ్యం తోడై మంచం పట్టిన ఆమెకి మెదడొక్కటే పనిచేస్తోంది. పిల్లలామె భౌతిక కాయానికి ఏ లోటూ లేకుండా సేవలు చేస్తున్నారు. కానీ పిల్లలతో గత జీవితం మధురస్మృతుల్ని ముచ్చట్లుగా చెప్పుకోవాలని తపనపడే ఆమె మనసుని ఉల్లాసపర్చలేరు. కొడుకు ఆలోచనల్లో ఆస్తి పంపకం, కూతురి ఆలోచనల్లో చంద్రహారం. ఆర్థికావసరాలు సున్నితమైన మానవసంబంధాల్ని మరుగున పడేస్తున్నాయని గ్రహించిన ఆమె- జీవితాన్ని అర్థం చేసుకునే పరిణతి సాధించకపోతే మరణించడానికి అర్హత లేదనుకుంటూ- ఆస్తి పంపకాల వివరాల్ని కాగితంమీద పెట్టినాకనే కన్ను మూసింది.

**విశ్లేషణ:** భావప్రకటనలో స్పష్టత, అర్థవంతమైన వాక్యాలు, మారుతున్న విలువలపట్ల వేదన-అవగాహనల సమన్వయం- ఈ కథని ఉత్తమ కథల సరసన చేర్చుతాయి. 'చంద్రహారం అత్తగారి చేతుల్లోంచి నా చేతుల్లోకి మారినట్లే, జీవితం నా చేతుల్లోంచి పిల్లల చేతుల్లోకి మారింది. చంద్రహారం ఇంటికీ మార్వాడీ కొట్టుకీ మధ్య తిరిగినట్లు ఆశ నిరాశలమధ్య ఊగిసలాట జీవితం. పోరాటం లేకపోతే జీవితం లేదు. జీవితాన్ని అర్థం చేసుకునే పరిణతి సాధించకపోతే మరణించడానికి అర్హత లేదు' అన్న వ్యాఖ్య అద్భుతం. రచయితకి అభివందనాలు.